# తండ్రి యొక్క ప్రేమ లేఖ.

నీవు చదువబోయే మాటలు సత్యమైనవి. అవి దేవుని హృదయములో నుండి వచ్చుచున్నవి. కావున నీవు అవకాశమిస్తే అవి నీ జీవితాన్ని మార్చును.దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. నీ జీవిత కాలమంతా వెదకుచున్న తండ్రి ఆయనే.ఇది నీకు ఆయన రాసిన ప్రేమ లేఖ.నా బిడ్డా నేనెవరో నీకు తెలియకపోవచ్చు. కాని నీ గూర్చి నాకంతా తెలుసు. నీవు కూర్చుండుట లేచుట నాకు తెలియును.నీ చర్యలన్ని నాకు తెలిసే వున్నవి. నీ తలపై వున్న వెంట్రుకలన్ని గూడా లెక్కించబడివున్నవి.నీవు నా స్వరూపమందు చేయబడితివి.నా యందే నీవు జీవించుచున్నావు. చలించుచున్నావు. ఉనికి కలిగి వున్నావు. నీవు నిజముగా నా బిడ్డవు.నీవు నీ తల్లి గర్భమందు పడక మునుపే నేను నిన్ను ఎరిగి వున్నాను. సమస్త సృష్టిని సృష్టించుటకు ఉద్దేశించినపుడే నేను నిన్ను ఏర్పరచుకొంటిని.నీవు తప్పు కాదు. నీ దినములన్నియు నా గ్రంధములో లిఖితములాయెను.నీ నిర్ణయ కాలమందు నివాస స్థలమును ఏర్పరచితిని. నీవు విచిత్రముగాను అద్భుతముగాను చేయబడి వున్నావు. నీ తల్లి గర్భమందు నేను నిన్ను రూపించితిని.నీవు పుట్టినప్పటినుండి నేను నిన్ను ఉద్ధరించితిని. నన్ను ఎరుగని వారి చొప్పున నేను సరిగా ప్రతినిధింపబడలేక పోయి వున్నాను .నేను దూరస్తుడను కోపిష్టిని కాకుండా పూర్ణ ప్రేమ స్వరూపినై వున్నాను. నేను నా ప్రేమను ధారళముగ నీ పై కుమ్మరించుటయే నా కోరిక.ఎందుకంటే నీవు నా బిడ్డవు. నేను నీ తండ్రినై వున్నందున నీ భూలోక తండ్రి నీకిచ్చుదానికంటె అధికముగ నీకు నేనిచ్చువాడను.ఎందుకంటే నేనే నీ పరిపూర్ణుడైన తండ్రిని. శ్రేష్టమైన ప్రతి ఈవియు సంపూర్ణమైన ప్రతి వరమును నా చేతి నుండే నీకు వచ్చును.నీ అన్ని అవసరములను మరియు నీ కోరికలను నెరవేర్చువాడను నేనే.నేను నిన్ను గూర్చి ఉద్దేసించిన సంగతులు సమాధానకరమైనవి. ఎందుకంటె నేను నిన్ను శాశ్వతమైన ప్రేమతో ప్రేమించితిని. నేను నిన్ను గూర్చి వుద్దేసించిన సంగతులు సంఖ్యలో ఇసుక కంటే అధికములు. నేను ఆనంద స్వరముతో నిన్ను గూర్చి వుల్లసించువాడనై వున్నాను.నేను నీకు మేలు చేయుట ఎన్నటికి మానను.ఎందుకంటే సమస్త జనులలో నీవు నా స్వకీయ సంపాద్యము.నేను నిన్ను స్థాపించుటకు నా పూర్ణ హృదయముతో నా పూర్ణ ప్రాణముతో ఆశిస్తున్నాను.నేను నీకు గ్రహింపలేని గొప్ప సంగతులను గూడమైన సంగతులను తెలియజేతును. నీవు నన్ను నీ పూర్ణ హృదయముతొ వెదకిన ఎడల నీవు నన్ను కనుగొందువు. నీవు నాలో ఆనందిచెదవు.నేను నీ హృదయ వాంచలను తీర్చెదను. ఎందుకంటె ఆ హృదయ వాంచలను కలుగ చేసిన వాడను నేనే.నీవు వూహించువాటికంటే అత్యధికముగా నేను నీ కొరకు చేయ శక్తి గలవాడను. ఎందుకంటె నీకు నిత్యమైన ఆదరణను ఇచ్చు వాడను నేనే.నేను నీకు కలుగు శ్రమలన్నిటిలో నిన్ను ఆదరించువాడను.నీవు విరిగిన మనసుతో వున్నప్పుదు నేను నీకు సమీపముగ వుందును.నేను నిన్ను రొమ్మున ఆనించుకొని గొర్రెల కాపరి గొర్రెపిల్లను మేపునట్లు నడిపించెదను.ఆదే విధముగ నేను నీ కన్నుల భాష్ప బిందువులను తుడిచివేయుదను.నీవు భూలోకములో అనుభవించిన బాధలన్నిటిని నేను తీసివేయుదును. నేను నీ తండ్రిని.నేను నా కుమారుడైన ఏసుని ప్రేమించినట్లే నిన్ను కూడా ప్రేమించుచున్నాను. నీకోసమైన నా ప్రేమను నేను ఏసుని మూలముగ ప్రకటించితిని . ఏసు నా వ్యక్తిత్వపు ప్రతిరూపమై వున్నాడు.నేను నిన్ను విరోధించక నీ పక్షమునే వున్నానని ప్రకటించుటకు ఏసు వచ్చెను.నేను నీ అపరాధములను లెక్కించుటలేదు అని నీకు తెలియపరచుటకే ఏసు వచ్చెను. నీవు నేను సమాధానపడుటకె ఏసు చనిపోయెను.ఆయన ప్రాణము నేను నీ కొరకు వుంచిన ప్రేమ నిజమని చూపించేదిగా వున్నది.నేను నీ ప్రేమను పొందాలని నెను ప్రేమించిన అన్నిటిని వదిలి పెట్టాను. నీవు బహుమానమైన నా కుమారుడు ఏసుని స్వీకరిస్తే నన్ను స్వీకరించినట్లే. ఏమైనను నిన్ను నా ప్రేమ నుండి దూరపరచ నేరదు.

ఇంటికి రా. పరలోకమే చూడని మహా అతిధ్యమును నేను నీకు చేసెదను. నేను ఎల్లప్పుడు నీ తండ్రినై వున్నాను.ఇక ముందుకును సదాకాలము నీ తండ్రినై వుందును.
నా ప్రశ్న ఏమిటంటె నీవు నా బిడ్డగ వుందువా? నేను నీ కొరకు వేచి వున్నాను.

## ప్రేమతో నీ తండ్రి - సర్వశక్తుడైన దేవుడు

Father's Love Letter Telugu Translation Used By Permission Father Heart Communications Copyright 1999
www.Fathersloveletter.com/Telugu